# 27న చలో వరంగల్...

- బీఆర్ఎస్ శ్రేణులు కదలిరావాలి: బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్
- కాంగ్రెస్‌వి ఉచిత పథకాలు కావు... ఉత్తుత్తి పథకాలే: బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నాగేష్, బోర్డు మాజీ సభ్యుడు లోకనాథ్, తదితరులు

బొల్లారం, ఏప్రిల్ 20: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి వెలుదామని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ పేర్కొన్నారు. మహాసభను పురస్కరించుకొని ఈ నెల 27న వరంగల్లో తలపెట్టిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే, కంటోన్మెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఎనిమిదో వార్డులో మాజీ బోర్డు సభ్యులు లోకనాథ్ అధ్యక్షతన జరిగిన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా గజ్జెల నాగేష్ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు గర్వపడేలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల మన్ననలను పొందిన ప్రభుత్వం కేసీఆర్‌ది అని గుర్తు చేశారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్లు, ఆసరా పెన్షన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికీ కేసీఆర్ పాలనను ప్రజలు మర్చిపోలేకపోతున్నారని, మరో మారు కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి వందలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం చలో వరంగల్ గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగాల మురళియాదవ్, అధ్యక్షుడు రవికుమార్, శివ, సుశీల్ గౌడ్, సురేందర్, నాయిబ్రాహ్మణ రవి, గౌరమ్మ పాల్గొన్నారు.

### గులాబీ దళం... బలమేంటో చూపుదాం..

కంటోన్మెంట్: గులాబీ దళం బలమేంటో చూపించే సమయం ఆసన్నమైందని.. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు తరలి వెళ్లాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు. బోయిన్‌పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఒకటో వార్డుకు చెందిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 27న చలో వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ వద్ద కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలందరూ కలిసికట్టుగా రావాలని సూచించారు. పార్టీ స్థాపించి 25 ఏండ్లు కావస్తున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలన్నారు. సభకు బయలుదేరే సమయంలో ప్రతిబస్తీ, వార్డుల్లో జెండాను ఎగురవేయాలని సూచించారు. 25 ఏండ్ల ఉద్యమ గుర్తులు, తెలంగాణ అభివృద్ధి గుర్తు చేసుకుంటూ నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రైతు బంధు లేక, సమయానికి పింఛన్లు ఇవ్వక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే నేడు కనిపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఉచిత పథకాలు కాదని, అవి ఉత్త పథకాలే అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా పంటలు ఎండిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, అది మాని అభివృద్ధిపై దృష్టిపెట్టాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వార్డు వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సెక్రటరీ అనుముల విజయ్, మైనార్టీ అధ్యక్షుడు హసీన్‌ఖాన్, మహిళా అధ్యక్షురాలు పద్మ, మార్కెట్ మాజీ డైరెక్టర్ మీనాభాస్కర్, నేతలు మధు, కృష్ణరెడ్డి, బుజ్జిరెడ్డి, రిజ్వాన్, సందీప్, చంద్రమోహన్, కిషోర్, సతీష్, సబిత, భాగ్యమ్మ, సౌజన్య పాల్గొన్నారు.

### వాడవాడలా తరలి రావాలి..

బన్సీలాల్‌పేట్: బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ కే.హేమలత అన్నారు. బన్సీలాల్‌పేట్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 2001లో టీఆర్ఎస్ ఆవిర్భవించి, 14 ఏళ్లు ఉద్యమ పార్టీగా, పదేళ్లు అధికార పార్టీగా, ఏడాదిన్నరగా ప్రతిపక్ష పార్టీగా 25 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా వరంగల్‌లో సభ నిర్వహించనున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో పూర్తిగా విఫలమై, అన్ని వర్గాల ఆగ్రహానికి గురైందన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఎక్కడ చూసినా ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో తప్పకుండా మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశాల మేరకు 500 మంది సభకు తరలి రావాలని కోరారు. నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్‌కుమార్, అరుణ్‌గౌడ్, రాజేందర్, ఫహీం, జావేద్, నాగభూషణం ప్రతినిధులు పాల్గొన్నారు.



బోయిన్‌పల్లిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి



బన్సీలాల్‌పేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ హేమలత

## రజతోత్సవ సభకు తరలిరావాలి



జయసింహ

చిక్కడపల్లి, ఏప్రిల్ 20: వరంగల్‌లో 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున పార్టీ బీఆర్ఎస్ శ్రేణులు తరలి వచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. ఆదివారం గాంధీనగర్‌లో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ముషీరాబాద్ నియోజకవర్గ డివిజన్ల వారీగా సమావేశం నిర్వహించామని తెలిపారు. కేసీఆర్ సారథ్యంలో ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రం సాధించామని గుర్తు చేశారు. పదేండ్లుగా తెలంగాణను సంక్షేమం, అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో ప్రజాపాలన అని చెప్పుకుంటూ నిర్బంధ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎనలేని అభివృద్ధి జరిగిందని తెలిపారు. సభను విజయ వంతం చేయడానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీకి హాజరు కావాలి

సికింద్రాబాద్, ఏప్రిల్ 20: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 21న నిర్వహించే ప్లీనరీకి ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లూరి అనిల్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారులతో పాటు పలువురు మేధావులు, నాయకులు, రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేయనున్నారని తెలిపారు. సీతాఫల్ మండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## 23న జరిగే కల్యాణానికి ఆహ్వానం



బంగారు మైసమ్మ ఆలయంలో జరిగే కల్యాణానికి రావాలని ఎమ్మెల్సీ కవితను ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 20: బంగారు మైసమ్మ ఆలయంలో ఈనెల 23న జరిగే అమ్మవారి కల్యాణానికి రావాలని ఎమ్మెల్సీ కవిత, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుకు ఆలయ కమిటీ సభ్యులు వేర్వేగా ఆహ్వానం అందించారు. సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని మధురానగర్‌కాలనీ బంగారు మైసమ్మ దేవాలయ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 23న నిర్వహించే అమ్మవారి కల్యానోత్సవంలో పాల్గొనాలని కోరుతూ ఆలయ చైర్మన్ గుర్రం పవన్‌గౌడ్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలకుంట హరి, ఆలయ సభ్యులు, ఢిల్లీ బాలిరెడ్డి, సంగం జగదీశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, శైలందర్, టాటా స్కై శ్రీనివాస్, అజీజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న 1966-2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

బొల్లారం, ఏప్రిల్ 20: కంటోన్మెంట్ ఒకటో వార్డు న్యూబోయినపల్లిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1966 నుంచి 2005 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బోయిన్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. దశాబ్దాల తర్వాత బాల్య స్నేహితులు కలుసుకోవడంతో చాల ఆనందంగా గడిపారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రాజకీయ, వ్యాపార, ఉద్యోగస్తులుగా స్థిరపడే విధంగా తీర్చి దిద్దిన అప్పటి ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమములో జంపన ప్రతాప్, ముద్దం నరసింహ యాదవ్, బలరాంయాదవ్, గణేష్, బండి రామకృష్ణ, పాండు, రఘువీర్ సింగ్, సుధాకర్, కొండల్‌యాదవ్, నరేంద్ర ఆచార్య, ఈశ్వర్, సురేష్, వెంకట్‌రెడ్డి, మల్లికార్జున్, కృష్ణారెడ్డి, మధు, వెంకటేష్ పాల్గొన్నారు.

## అలరించిన విద్యార్థుల భరతనాట్య ప్రదర్శన



నృత్యాలు ప్రదర్శించిన విద్యార్థులతో ప్రతినిధులు

బేగంపేట్, ఏప్రిల్ 20: అభ్యుదయ ఫెస్టివల్ సుబ్బలక్ష్మీ నృత్యశాల ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్‌లో కళాక్షేత్ర పూర్వ విద్యార్థిని సుబ్బలక్ష్మీ నాయత్వంలో నృత్య కళా ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థినులు చేసిన భరత నాట్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా అలరింపు నుంచి అభంగ్ వరకు వివిధ రకాల నృత్యాలను విద్యార్థులు ప్రదర్శించి సభికులను మంత్రముగ్దులను చేశారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



కళాకారులను అభినందిస్తున్న వినయ్‌కుమార్, సూర్యప్రకాష్ తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 20: గాంధీనగర్ లోని అశోక్ నగర్ కల్చరల్-వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'నెల నేలా కళా వెన్నెల' సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆపాత మధురాలు-సంగీత విభావరి, కూచిపూడి నృత్య ప్రదర్శన, కథక్ నృత్యం, ఆడేనే శివుడి తాండవం, పేరిణి నృత్యం లాంటి అనేక సంకృతిక కార్యక్రమాలను కళాకారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాకారులను బీజేపీ నాయకుడు ఎ.వినయ్‌కుమార్ అభినందించారు. సర్టిఫికెట్లను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యప్రకాష్, ఉపాధ్యక్షుడు డా.అంజిబాబు, వై ఆర్.రెడ్డి, పద్మావతి, శివ నాయుడు, నాగలక్ష్మి, సూర్యనారాయణ, ఎంవీవీ సూర్యనారాయణ, ఉమ, రామలక్ష్మి, హ్యన్మంత్‌రావు పాల్గొన్నారు.

## పాత్రికేయుల మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత



సంతాప సభలో మాట్లాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య

ముషీరాబాద్, ఏప్రిల్ 20: జర్నలిస్టుల ఆత్మహత్యలు, అనారోగ్య మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఫలితంగా జర్నలిస్టులు ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం త్యాగరాయగాన సభలో జరిగిన దివంగత సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏండ్లతరబడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం, వైద్య ఆరోగ్య సదుపాయం లేకపోవడంతో ఎంతో మంది ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. నాగరాజు నిబద్ధత కలిగిన జర్నలిస్టు అని కొనియాడారు. సభలో సీనియర్ జర్నలిస్టులు సత్యనారాయణ, పద్మారావు, మోహన్‌రావు, జగన్‌రెడ్డి, యుగంధర్, బాలకృష్ణ, రమేష్, జీహెచ్‌జె హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.పాండురంగారావు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బేగంపేట్, ఏప్రిల్ 20: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జీరా క్లబ్ అధ్యక్షుడు గౌరీ శంకర్ తెలిపారు. కిమ్స్-సన్‌షైన్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 300 మందికి ఉచితంగా బీపీ, షుగర్, కంటి వైద్యంతో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. జీరా క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీరా క్లబ్ సభ్యులు శంకర్, ప్రమోద్‌రెడ్డి, శ్రీధర్ రావు, మురళీధర్ సభ్యులు పాల్గొన్నారు.

## రేపు విశ్వ తెలుగు - వెలుగు పురస్కారాల ప్రదానం

ఖైరతాబాద్, ఏప్రిల్ 20: అంతర్జాతీయ సాంస్కృతిక, సారస్వత సంఘం (ఇట్కాలా) ఆధ్వర్యంలో ఈ నెల 22న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలుగు- వెలుగు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు, సంస్కృతి రత్న డాక్టర్ కె. ధర్మారావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ కళాకారులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారికి ఈ పురస్కారాలను అందజేస్తామన్నారు. కార్యక్రమానికి శాసన మండలి సభాపతి గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

## నేటి నుంచి ఉచితంగా సమ్మర్ క్యాంప్

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 20: బ్రహ్మ కుమారిస్ శ్రీనగర్‌కాలనీ బ్రాంచ్ ఆధ్వర్యంలో నేటి నుంచి 23 వరకు 8 నుంచి 14 ఏండ్లలోపు పిల్లలకు 'రిలాక్స్ కిడ్స్' ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి బ్రహ్మ కుమారి బిందు తెలిపారు. యూసుఫ్‌గూడ గ్రీన్ బావర్చి ప్రాంతంలో ఉన్న ఆశ్రమంలో ప్రతి రోజూ సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు చిన్నారులకు మెడిటేషన్, మెదడుకు పదును పెట్టే గేమ్స్, సందేశాత్మక స్టోరీస్, యోగా, హెల్త్ టిప్స్ తదితర అంశాలపై ఉచిత శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అడ్మిషన్ల కోసం 87904 07771, 93951 52404 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## సింగిల్ విండో పద్ధతిలో ప్రభుత్వమే జీతాలు చెల్లించాలి




డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధి

చిక్కడపల్లి, ఏప్రిల్ 20: ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి సింగిల్ విండో పద్ధతిలో ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్(డీఏటీఏ) ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ మోయునుద్దీన్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రజాకవి జయరాజు, ప్రొఫెసర్ ముత్తయ్య, ప్రొఫెసర్ విజయ్, ప్రొఫెసర్ వెంకటదాసు మారేడు, ప్రొఫెసర్ స్వామి దాసు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాల యజమాన్యాలు ఇంజినీరింగ్ విద్యను వ్యాపారంగా మార్చి లాభాలు గడుస్తున్నాయని అన్నారు. అధ్యాపకులకు సరైన జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. విద్యార్థులకు నాణ్యత విద్యను అందజేయడం లేదని ఆరోపించారు. మేనేజ్‌మెంట్ బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించడం లేదని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. యూజీసీ, ఏఐసీటీఈ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు రూపొందించిన నిబంధనలను పాటించడం లేదని తెలిపారు. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల యజమాన్యంపై చర్యలు తీసుకోకుండా వారితో కుమ్మక్కై విద్యార్థులకు అధ్యాపకులకు నాన్ టీచింగ్ సిబ్బందికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ శ్రవణ్‌కుమార్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, ప్రొఫెసర్ ఎం.నరసయ్య, ప్రొఫెసర్ శోభారాణి, ప్రొఫెసర్ శ్రీశోభ, ప్రొఫెసర్ బాగయ్య, కోల జనార్ధన్, డాక్టర్ వనమాల, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు



### ఈస్టర్ వేడుకల్లో ఎమ్మెల్యే ముఠా..

ముషీరాబాద్: రాంనగర్ ఎంబీ పిలథెలిపి చర్చిలో జరిగిన ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ నాయకుడు జయసింహ, చర్చి నిర్వాహకులు రావులపాటి మోజస్, విక్టోరియల్ పాల్, అబ్రహం, దేవదానం, శ్యాంసుందర్, మన్మోహన్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



గ్యారీసన్ వెస్లీ చర్చిలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న రెవ.డాక్టర్ రాజేశ్వర్ సోలోమన్

బొల్లారం, ఏప్రిల్ 20: కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి లాల్బజార్ గారిసన్ వెస్లీ చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరై భక్తులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రొఫెసర్ రేవ.డాక్టర్ రాజేశ్వర్ సాల్మన్ మాట్లాడుతూ యావత్ విశ్వంలో భక్తి కలిగిన క్రైస్తవులు యేసు క్రీస్తు యొక్క విశ్వాసులు నేడు అత్యంత భక్తి పునరుద్ధాన దినమని తెలిపారు. కార్యక్రమంలో పీటర్, చార్లెస్‌బాబు, లియోనార్డ్ పాల్గొన్నారు

### ఘనంగా ఈస్టర్ వేడుకలు

కంటోన్మెంట్ కేజేఆర్ గార్డెన్లో లైఫ్ చేంజింగ్ రివైవల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పీజే. స్టీఫెన్ పాల్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండే అధిక సంఖ్యలో హాజరై ప్రార్ధనలు చేశారు. అనంతరం స్టీఫెన్ పాల్ భక్తులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసి సందేశం ఇచ్చారు.



బొల్లారం హోలీ ట్రినిటీ చర్చిలో నాటికను ప్రదర్శిస్తున్న యువత



భక్తులకు సందేశాన్ని అందిస్తున్న పీజే స్టీఫెన్ పాల్

## యువతి అదృశ్యం



దుండిగల్: ఓ యువతి అదృశ్యమైన ఘటన సూరారం పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాలు.. కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ పరిధి, సూరారంకాలనీ గృహ సముదాయంలో మామిళ్ల సూర్యకళ, రాజ్‌కుమార్ కుమార్తె సమంత ఇంటర్ చదువుతోంది. వారు ప్రైవేట్ ఉద్యోగులు. శనివారం రాత్రి కుటుంబ సభ్యులు భోజనం చేసిన తర్వాత అర్ధరాత్రి వరకు టీవీ చూసి పడకున్నారు. ఉదయం సమంత కనిపించలేదు. పరిసర ప్రాంతాలు, స్నేహితులు, బంధువు ఇండ్లల్లోనూ ఆరా తీసినప్పటికీ ఆచూకీ తెలియలేదు. ఆదివారం తల్లి సూర్యకళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉన్నది.


**IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE VIKARABAD DISTRICT AT: VIKARABAD**
**O.S. No: 407 OF 2021**

Between:
Smt. P.Eshwaramma ...Plaintiffs
And
Boini Venkaiah & others ...Defendants

To,
Mega Cybertech Limited, Reg. Office at 1-7-27-34, 1st Floor, United Building Complex, S.D.Road, Secunderabad Rep, By Its Director Sri P.Suredra Prakash Bhandari S/o. U.M. Bandari R/o.262, B-Complex, Srila Heeights, East Marredpally, Secunderabad

**NOTICE**

Please take notice that the plaintiffs named above has filed the above suit for Partition & separate possession and Injunction and the said matter is posted on 28.04.2025 for your appearance.

Therefore you are hereby informed to attend and appear before the Hon'ble court on 28.04.2025 at 10.30 am either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"BY ORDER OF THE COURT"
Sd/- **M.RAMA DEVI**
**B.SRINIVAS REDDY**
Advocates
Off @ No. 9-137/2, Opp: Axis Bank National High Way, Patancheru Town & Mandal, Sanga Reddy District. **Cell: 9100942224**

**IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE VIKARABAD DISTRICT AT: VIKARABAD**
**I.A.No. 517 of 2021**
**In**
**O.S. No: 407 OF 2021**

Between:
Smt. P.Eshwaramma ...Petitioners/Plaintiffs
And
Boini Venkaiah & others ...Respondents/Defendants

To,
Mega Cybertech Limited, Reg. Office at 1-7-27-34, 1st Floor, United Building Complex, S.D.Road, Secunderabad Rep, By Its Director Sri P.Suredra Prakash Bhandari S/o. U.M. Bandari R/o.262, B-Complex, Srila Heeights, East Marredpally, Secunderabad

**NOTICE**

Please take notice that the Petitioners/plaintiffs named above has filed the above suit for Partition & separate possession and Injunction and the said matter is posted on 28.04.2025 for your appearance.

Therefore you are hereby informed to attend and appear before the Hon'ble court on 28.04.2025 at 10.30 am either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"BY ORDER OF THE COURT"
Sd/- **M.RAMA DEVI**
**B.SRINIVAS REDDY**
Advocates
Off @ No. 9-137/2, Opp: Axis Bank National High Way, Patancheru Town & Mandal, Sanga Reddy District. **Cell: 9100942224**